Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ

Corporate Communication Wing
Seethammadhara,Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com

పత్రికాప్రకటన

# 17 మంది పై విద్యుత్ చౌర్యం కేసులు

## రూ.5,40,148 అపరాధ రుసుం విధింపు

ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ (ఏపీఈపీడీసీఎల్) విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వినియోగదారులపై కేసులు నమోదుచేసి భారీ స్థాయిలో అపరాధ రుసుం విధిస్తోంది. సంస్థ పరిధిలోని ఐదు ఆపరేషన్ సర్కిళ్ళ పరిధిలోని విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 17 మంది విద్యుత్ వినియోగదారులపై కేసులు నమోదుచేసి రూ.5,40,148 అపరాధరుసుం విధించినట్టు విశాఖపట్నంలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయం గురువారం విడుదలచేసిన ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. సంస్థ విద్యుత్ చౌర్య నిరోధక విభాగం అధికారులు జరిపిన దాడుల్లో పలువురు విద్యుత్ వినియోగదారులు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతూ పట్టు బడ్డారని వారిపై కేసులు నమోదుచేయడం జరిగిందని ఆ ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం ఆపరేషన్ సర్కిల్ పరిధిలోని మదురవాడ విద్యుత్ పంపిణి విభాగంలో బి.లక్ష్మి నాయుడు గృహవిద్యుత్ సర్వీసు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నట్టు గుర్తించి 10778 రూపాయలు అపరాధ రుసుం విధించారు. రాజమండ్రి ఆపరేషన్ సర్కిల్ పరిధిలోని కోడూరులో విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న శ్రీ భవానీ శంకర్ ఎంటర్ ప్రైజస్‌కు 72,567 రూపాయలు అపరాధ రుసుం విధించి సంస్థ కు చెందిన తాడి శేషారెడ్డిపై కేసు నమోదుచేశారు. మండపేట పరిధిలోని వెంకటేశ్వరా పౌల్ట్రీ ఫారంలో విద్యుత్ చౌర్యం జరుగుతుందని గుర్తించి సంస్థకు చెందిన ఎం.ఎస్.రావుపై కేసు నమోదుచేసి 9626 రూపాయలు అపరాధరుసుం విధించారు. పత్తిపాడు మండలంలోని లంపకాల్వ గ్రామంలో ఎం.జె.కోరవాయిలు గృహవిద్యుత్ సర్వీసులో విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నట్టు గుర్తించి కేసు నమోదుచేసి 7,026 రూపాయల అపరాధ రుసుం విధించారు. కరప మండలంలోని కొంగోడు విద్యుత్ పంపిణి విభాగం పరిధిలో ఒక రైతు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నట్టు గుర్తించి నాలుగు కేసులు నమోదుచేశారు. రెయ్యల చెరువుల సాగుకు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వెల్లూరి సూర్యణారాయణ పై విద్యుత్ సర్వీసు నెంబరు 399 కేసులో 98,160 రూపాయలు,విద్యుత్ సర్వీసు నెంబరు 398 కేసులో 7,372 రూపాయలు, సర్వీసు నెంబరు 397 కేసులో 41,180 రూపాయలు, సర్వీసు నెంబరు 396 కేసులో 1,28.906 రూపాయలు అపరాధరుసుం విధించారు.శ్రీకాకుళం ఆపరేషన్ సర్కిల్ పరిధిలోని ఇచ్ఛాపురం మండలం సోంపేటలో వాణిజ్య విద్యుత్ సర్వీసు నెంబరు 372 కలిగిన ఢిల్లీరావు ఆసి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నట్టు గుర్తించి 20,969 రూపాయల అపరాధ రుసుం విధించారు. విజయనగరం ఆపరేషన్ సర్కిల్ పరిధిలోని సాలూరులో వాణిజ్య కేటగిరి సర్వీసు నెంబరు 7930 బి.నాగేశ్వర రావు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నట్టు గుర్తించి 7,267 రూపాయల ఫైన్ విధించారు. తెర్లాంలోని

Continued-Page2

గృహవిద్యుత్ సర్వీసు నెంబరు 13 జె.సూర్యా రావు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నట్టు గుర్తించి కేసునమోదుచేసి 8,150 రూపాయల అపరాధ రుసుం విధించారు. గట్యాడ మండలం పెద్ద మదుపాడకు చెందిన జి.తిరుపతి రావు సర్వీసు నెంబరు 76 వాణిజ్య విద్యుత్ కనెక్షన్‌పై కేసు నమోదుచేసి 20,945 రూపాయల అపరాధరుసుం విధించారు. పార్వతీపురం పట్టణంలోని బి.జి.ఎస్.ఎన్.ప్రసాద్ సర్వీసు నెంబరు 5557 గృహవిద్యుత్ కనెక్షన్ విద్యుత్ చౌర్యానికి పాల్పడుతుండడంతో 11,627 రూపాయల అపరాధరుసుం విధించారు. గరుగుబిల్లి మండలం ఉల్లిబద్ర విద్యుత్ పంపిణి విభాగం సర్వీసు నెంబరు 67 కె.లింగం పై విద్యుత్ చౌర్యం కేసు నమోదుచేసి 16,130 రూపాయలు ఫైన్ విధించారు. అదే మండలం గొట్టివలసకు చెందిన బి.బలరామనాయుడుకు చెందిన పరిశ్రమలో విద్యుత్ చౌర్యం జరుగుతున్నట్టు గుర్తించి 7,332 రూపాయల ఫైన్ విధించారు. గొట్టివలసకు చెందిన ఎం.సీతారామ స్వామి గృహంలో విద్యుత్ చౌర్యం కేసునమోదుచేసి 7397 రూపాయల ఫైన్ విధించారు. గొట్టివలసకు చెందిన జి.మహేష్ గృహంలో విద్యుత్ చౌర్యం జరుగుతున్నట్టు గుర్తించి 7,707 రూపాయలు, ఎ.వి.కృష్ణ గృహంలో విద్యుత్ చౌర్యం జరుగుతుందని గుర్తించి కేసు నమోదుచేసి 8,611 రూపాయాలు ఫైన్ వేశారు. సాలూరు కొంకి వీధికి చెందిన కె.వసంత లక్ష్మీ గృహ విద్యుత్ సర్వీసులో విద్యుత్ చౌర్యానికి పాల్పడినట్టు గుర్తించి 29 వేల 308 రూపాయలు అపరాధరుసుం విధించారు. పలాసకు చెందిన డి.కామేశ్వర రావు వాణిజ్య విద్యుత్ కనెక్షన్ సర్వీసు నెంబరు 689 లో విద్యుత్ చౌర్యం జరుగుతున్నట్టు గుర్తించి కేసునమోదుచేసి 19,090 రూపాయల అపరాధరుసుం విధించారు.

Dy.General Manager-Corporate Communication,
APEPDCL,Corporate Office,Visakhapatnam.

To
All the Bureau Chiefs/ Staff Reporters,
Print and Electronic Media.
Visakhapatnam,Vizianagaram.Srikakulam,Eluru,RJY.

Copy Submitted to: The Director (Operation) for favor of Information
The All Superintending Engineer, all Operation Circle for with a request to issuing the press note to local Press and Media.

PNo: CCW/APEPDCL/Issued on Date:10-06-10